అమృత్‌కిరణ్ కథల పోటీలో తృతీయ బహుమతి (రూ. 1,000/-) పొందిన కథ


# ఇన్‌స్టాల్‌మెంట్ డెత్

–'రాధిక'

శివం ఆఫీసులో గుమాస్తా. జీవితంలో అన్ని విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉంటాడు. చౌరస్తాలో అయినా సరే, మనుషులు లేనిచోట అయినా సరే ఎంతో జాగ్రత్తగా స్కూటర్ నడుపుతాడు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ. అనారోగ్యం కలిగించేవేవీ తినడు.

*ఎంత జాగ్రత్తగా వెహికల్ నడిపినా, అతను ఎంత జాగ్రత్తగా ఉన్నా, అవతలి వారు రాష్‌గా వెహికల్ నడపడంతో డాష్‌కొట్టక* **తప్పలేదు.**

**స్కూటర్ని డాష్ కొట్టిన శేఖరం వెనక్కి తిరిగి చూడకుండా పారిపోయాడు. అతని స్కూటర్**కు దెబ్బలు తగిలాయి. మనిషి క్షేమంగా ఉన్నాడు. శివం స్కూటర్ మాత్రం నిక్షేపంగా ఉంది. కాని అతని శరీరం గాయాలకి నిలయమైంది. అక్కడ ఉన్నవారు అతన్ని దయదలచి ప్రైవేటు నర్సింగ్



## డాన్సు

షాపువాడిని అడిగాడు రామం.

"ఏమిటీ...'బ్రేక్‌డాన్సు చిచ్చుబుడ్లా..' ఏదీ కాల్చిచూపించు."

"అదేం డాన్సు చేయదండీ... మనమే డాన్స్ చేస్తూ కాల్చుకోవాలి.

-కె.వి.మధుసూదనరావు, కాకినాడ.

హోమ్‌కి తీసికెళ్ళారు.

అది మెడికోలీగల్ కేసు (ఎమ్.ఎల్.సి కేస్)! పైగా శివం పరిస్థితేమంత బాగాలేదు. అందుకే ఎవరూ నర్సింగ్ హోమ్‌లో అతణ్ణి అడ్మిట్ చేసుకోలేదు.

శివం మాట్లాడే స్థితిలో లేడు. బాధపడుతోన్న శవంలా ఉన్నాడు. ఒళ్ళు పచ్చిపుండులా ఉంది. అయినా నోరు విప్పి చెప్పలేకపోతున్నాడు.

ఆ తర్వాత శివాన్ని గవర్నమెంటు ఆసుపత్రికి తీసికొని వచ్చారు. కేజువాలిటీలో వార్డుబోయ్‌కి డబ్బుతో షేక్ హాండ్ ఇస్తేగాని లోపలికి సులువుగా వెళ్ళడానికి కుదరలేదు.

శివాన్ని అక్కడ చేర్చిన వాళ్ళు శివం చుట్టాలికి కబురు పెట్టి, వారెళ్ళిపోయారు.

శివం భార్య వాణి గోలుగోలున ఏడుస్తూ వచ్చింది. అప్పటికే శివం అక్కడ చేరి మూడు గంటలయింది.

ఏదో కేసు నమోదు చేసుకున్నారేగాని, నగదు చేతిలోపడే వరకు ఎవరూ పట్టించుకోలేదు.

శివం అన్న సూర్యం ఎక్కడో అప్పుచేసి డబ్బు తెచ్చే వరకూ అతనికి ట్రీట్‌మెంట్ అందలేదు.

అక్కడ పేషెంటుని చూసి, కంగారు పడిన వాళ్ళు గానీ బ్రతికించాలని తాపత్రయపడిన వాళ్ళుగానీ ఎవ్వరూ లేరు.

చివరికి కేసుని వార్డుకి పంపించారు. అక్కడా అదేస్థితి... డబ్బులు గుంజేపద్ధతి.

సూర్యం మళ్ళీ అప్పుచేసి అక్కడి వాళ్ళందరి చేతులూ తడిపాడు.

ఈలోగా సూర్యుడు అస్తమించడం, ఉదయించడం కూడా జరిగింది.

శివం బాధతో మూలుగుతుంటే... సూర్యం అప్పుల్లో మూలుగుతున్నాడు.

చిట్ట చివరికి శివాన్ని పరీక్షించిన డాక్టరు 'ఈ కేసు నాది కాదు' అంటూ మరో వార్డుకి షిఫ్టుచేశాడు.

వైకుంఠపాళిలో పాము నోటబడ్డశివం మళ్ళీ మొదటికే వచ్చాడు.

సూర్యం, మరో అప్పులాడి గుమ్మం తొక్కితేగాని శివం ఆ వార్డులో పరీక్షకు నోచుకోలేదు.

అక్కడి రక్తపరీక్షలు... అవోరకం శిక్షలు! స్కానింగులకే మీనింగులుండవు.

ఎక్స్‌రేలు, యూరిన్ టెస్ట్‌లు, బ్లడ్ టెస్టులన్నీ నామకార్థమే.

రెండోవార్డు వాళ్ళు సూదులు గుచ్చారు, మందులు తాగించారు.

వార్డ్ బోయ్‌లు బెడ్‌ప్యాన్ దగ్గర తిప్పలు పెట్టారు.

సిస్టర్స్, అటెండెంట్స్ మీద అకారణంగా చిర్రుబుర్రులాడారు. డాక్టరుగారు ఈ కేసు నాది కాదు అన్నట్లు శివాన్ని దాటుకొని వెళ్ళిపోయారు.

ఆ నిర్లక్ష్యం అంతా తరువాత డబ్బుతో తుడుచుకుపోయింది.

శివంపై శ్రద్ధ ఎక్కువయింది అప్పటికే ఆరోగ్యం క్షీణించసాగింది.

చేతులు తడిపేవరకూ చేతలకి కాళ్ళురాలేదు. అది ప్రభుత్వ ఆసుపత్రి అన్న మాస్క్ వేసుకున్న ప్రైవేటు ఆసుపత్రి. అక్కడ నీతి నేతిబీరకాయలో నెయ్యిలాంటిది.

మొత్తానికి డబ్బు నీళ్ళలాగ ఖర్చవుతోంది. టెస్టులూ జరుగుతున్నాయి. మందులూ పడుతున్నాయి.

కాని శివం పరిస్థితి మాత్రం మింగేది విషమన్నట్లు గంట గంటకీ విషమిస్తోంది.

ఆ డాక్టర్లు, మిగిలిన స్టాఫ్, వెంట వెంటనే పేషెంటుని చూడకపోవడం, ట్రీట్‌మెంట్ వెంటనే ఇవ్వకపోవడం, హాస్పిటల్‌ని ప్లేగ్రౌండ్‌గా చేసుకుని పేషెంటుని బాల్ విసిరినట్లు ఒకవార్డు నుండి మరోవార్డుకి విసరడం, ఇవన్నీ శివాన్ని యమధర్మ రాజుకి దగ్గరచేశాయి.

సూర్యం ఖర్చు పెట్టిన డబ్బు ఏ బూడిదలో పడిందోగాని, శివం శరీరం శవమై బూడిద కావడానికి సిద్ధమైంది!

ఎమ్.ఎల్.సీ కేసు కాబట్టి బాడీని వెంటనే ఇవ్వలేదు.

మార్చ్యురీ దగ్గరా డబ్బులే! పోస్టుమార్టమ్ దగ్గరా డబ్బులే!

అర్జంటుగా శివం స్కూటర్ అమ్మేశాడు సూర్యం.

ఆ తర్వాత శివం బూడిద అయ్యాడు. అతనితోపాటు అతణ్ణి అంటిపెట్టుకునిఉన్న అతడి స్కూటరూ అతనితో పాటు వెళ్ళిపోయింది. మన చుట్టూ ఉన్న సమాజంలో శివం లాంటి వాళ్ళు, అణుపరంగా ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో డబ్బు ఖర్చు పెడుతూ ఇన్‌స్టాల్ మెంటులో బ్రతుకుతూ... చావడం ఇంకా అక్కడక్కడా జరుగుతూనే ఉంది.

ఇన్‌స్టాల్‌మెంటూ... నీకు జోహార్లు! షాపు దగ్గరానీవే.. చావుదగ్గరా నీవే!

### పరిచయం



కలంపేరు : రాధిక

పేరు : శ్రీమతి కస్తూరీ ప్రసాద్

విద్యార్హతలు : బి.ఏ.

శ్రీవారు : డా॥ రాజేంద్రప్రసాద్ న్యూరో సర్జన్

ప్రస్తుత నివాసం : గుంటూరు

1977 నుండి రచనలు చేస్తున్నాను. నా రచనలు వివిధ పత్రికలలో ప్రచురించబడటమేగాక, రేడియో, టివీలలోనూ ప్రసారం కాబడ్డాయి.

పెద్దవి, చిన్నవి కలిపి ఇది నేనందుకున్న పదిహేనవ బహుమతి.

బహుమతినిచ్చిన ఎడిటర్ గారికి కృతజ్ఞతలతో...

-రాధిక